నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
సోమవారం 09 డిసెంబర్ 2024 : పేజీలు 8

## నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



రాయచోటి, మేజర్ న్యూస్ ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 09న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

# ఆ రోడ్డున వెళ్లాలంటే గబ్బు గబ్బు...!

- అపరిశుభ్రతల నడుమ మాంసం విక్రయాలు.
- ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాడదీసి మాంసం విక్రయాలు.
- బహిరంగనే జంతువులను వధిస్తున్న నిర్వాహకులు.
- పట్టించుకోని మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది
- సంఘటన జరిగినప్పుడే అధికారుల హడావిడి

బద్వేల్, మేజర్‌న్యూస్. మున్సిపాలిటీ పరిధిలోని ఆ రోడ్డులో వెళ్లాలంటే ఎంతటి వాడైనాముక్కు మూసుకొని వెళ్లాల్సిందే వివరాలు తెలిస్తే సిద్ధవటం రోడ్‌లో ప్రధాన రహదారి వెంబడి మాంసం దుకాణం యజమానులు శుభ్రత పాటించకుండా తెల్లవారకమునుపే అపరిశుభ్రతల నడుమ యదేచ్ఛగా మాంసం విక్రయాలు జరుగుతున్న ప్పటికి సంబంధిత అధికారులు చూసి చూ డనట్లు వ్యవహరించడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని మాంసం దుకాణ యజమానులు కోళ్ల మాంసం విక్రయించేటప్పుడు పాటించవలసిన శుభ్రత పరిశుభ్రత పాటించకుండా ఇష్టానురితిలో అమ్మకాలు నిర్వహిస్తున్నారు. తెల్లవారుజా మున మాంసం అమ్మకాల కోసం షాపు ముం దు భాగంలో వేలాడ తీసిన మాంసం కృతులపై క్రిమి కీటకాలు వాలకుండా షాప్ నిర్వాహకులు ప్లాస్టిక్ కవర్ లాంటివి ఏర్పాటు చేయకుండా అలాగే విక్ర యించడం ద్వారా ఏమైనా అంటూ వ్యాధులు వస్తాయి ఆని కొనుగోలుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దానికి తోడు షాప్ యజమానులు మాంసం నిగ్రహించే రూములలో కోడిని శుభ్రపరిచేందుకు. డ్రై మిషన్ వినియోగించడం ద్వారా కోడికి సంబంధించిన శరీరంపై ఉన్న బొచ్చును డ్రై మిషన్ ద్వారా తొల గించడంతో వాటికి సంబంధించిన శరీర భాగాలతోపాటు శుభ్రపరచిన నీరు మురికిగా మారి షాపుల సమీపంలో ఉన్న డ్రైనేజీ కాలువలేకి వెళుతూ అక్కడే నిల్వఉండడం వల్ల దుర్గధకరమైన వాసన వస్తుందని వాటికి సమీపంలో ఉన్న షాప్ యజమానులు అదేవిధంగా కొనుగోలు చేసేందుకు వచ్చిన వినియోగదా రులు చెబుతున్నప్పటికీ వారు ఏ మాత్రం పట్టించుకోకుండా అలాగే విక్రయాలు చేపడుతు న్నారని పలువురు వాపోతున్నారు. కనీసం ఇలా విక్రయాలు అపరిశు భ్రతల నడుమ యజమానులు మాంస విక్రయాలు నిర్వహిస్తున్నప్పటికీ మున్సి పల్ సిబ్బంది గానీ ఆపై అధికారులు నిమ్మకు నీరొచ్చినట్టు వ్యవహరించడం పట్ల వినియోగదారులు సంవత్సరానికి మున్సిపాలిటీ కట్టే కప్పానికి సం బంధించి అక్కడ వ్యాపారం నిర్వహిస్తున్న దుకాణదారులు సిండికేట్ మున్సి పాలిటీ ఒకేసారి కప్పం కట్టడం వల్ల అధికా రులు షాపులను తనిఖీలు చేయకుండా ఉండడం దారుణం అన్నారు . ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ పట్టణమంతా శుభ్రంగా ఉండేందుకు కృషి చేస్తున్నారని ప్రతి దినము పత్రికల వారు ప్రచురించడం మంచిదైనప్పటికీ కానీ ఆ కమిషనర్ బహిరంగంగా మాంసం విక్ర యాలు చేసి నిర్వాహకులతో మాట్లాడి పరి శుభ్రతల నడుమ విక్రయాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విక్రయాల ముందు



దుర్వాసన వస్తున్నదంటే ఏమాత్రం పట్టిం చుకోవడం లేదని సమీపదుకాణ దారులు ఆందోళన చెందుతున్నారు.మాంసం నిర్వా హకులు బహిరంగంగా మాంసం దుకాణా ల ముందు మాంసకృతులను వేలాడదీస్తూ ఉండడం వల్ల షాపుల ముందు అధికంగా వీధి కుక్కల బెడద వల్ల ఆ దారిలో ప్రయాణించే పాదాచారులపై దాడి చేస్తున్నాయి. రహదారుల వెంబడి వాహనాలు వెళ్లినప్పుడు మాంసం కృతులపై దుమ్ము ధూళి పడడం వల్ల తీవ్ర అనారోగ్య పాలవుతారు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఆదివారం వచ్చింది అంటే దుకాణ యజమానులు షాపు ముందర భాగంలో వేలాడుతీస్తూ మాంసం విక్రయాలు చేపట్టడం వల్ల సిద్ధార్థ ట్రాఫిక్ జాబ్ అవడంతోరహదారి వెంబడి ప్రయాణించే పాదాచారులకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. దీనికి తోడు మాంసం షాపుల నుంచి అధికంగా దుర్వాసన రావడంతో ఎంతటి వారైనా ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మాంసం దుకాణదారులు ముందు భాగంలో ఉన్న కాలువలపై కూడికలు తీసేందుకు వీలు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల మాంసం విక్రయించేందుకు శుబ్రపరిచే నీరు అంతా ముందు భాగంలో ఉన్న డ్రైనేజీ కాలవలోకి వెళ్లి నిల్వ ఉండడం వల్ల

5లో

## యువతిపై కత్తిదాడి ఘటనలో నిందితుడిని వెంటనే అరెస్టు చేయండి

### ఇన్‌చార్జి ఎస్పీకి మంత్రి సవిత ఆదేశం



కడప, మేజర్‌న్యూస్ : కడప జిల్లా వేముల మండలం కొత్తపల్లిలో యువతిని అతి కిరాతకంగా కత్తితో దాడి చేసిన ఉన్మాది కుళాయప్పను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇన్చార్జి ఎస్పీ విద్యాసాగర్ నాయుడును జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ప్రేమించాలంటూ యువతిపై ప్రేమోన్మాది దాడి చేసిన విషయం తెలిసిన వెంటనే ఇన్చార్జి ఎస్పీతో మంత్రి ఫోన్లో మాట్లాడారు. పరారీలో ఉన్న నిందితుడిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత యువతికి మెరుగైన వైద్యమందించాలని ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. యువతికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, నిందితుడు ఎంతటివాడైనా విడిచిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టం చేశారు.

### జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదేశాల మేరకు

# బియ్యం అక్రమ నిల్వలు సీజ్

### అభినందించిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి






వార్త 8లో

# ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు ఆర్థిక సాయం



వేముల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు లింగాల రామలింగారెడ్డి వేల్పుల రాము తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు .ఈ సందర్భంగా లింగాల రామలింగారెడ్డి వేల్పుల రాము ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి, రెడ్డి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని చదును చేసిన టిడిపి నాయకుడు

### అడ్డుకున్న రెవెన్యూ అధికారులు



వేంపల్లి, మేజర్‌న్యూస్: వేంపల్లి మండలంలో ఎక్కడ ఖాళీ స్థలం కనపడినా కబ్జా చేసేందుకు వెనుకాడడం లేదు కొందరు రాజకియ నాయ కులు. ఈ క్రమంలో ఆదివారం అధికారులు ఎవరు రారు అనే ధైర్యంతో మం డలంలోని పాములూరు గుట్ట సమీపంలో 10 ఎకరాలు ప్రభుత్వ భూమిని, గుట్టను చదును చేసి మట్టినితోలే ప్రయత్నం చేశారు. జిల్లా తెలుగు యువత మాజీ కార్యదర్శి ఎద్దుల శేషారెడ్డి ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు తెర లేపా రు. జెసిబి, ట్రాక్టర్లు పెట్టి గుంతలకు మట్టితోలి 10 ఎకరాల ప్రభుత్వ భూమి నీ చదును చేస్తున్న క్రమంలో స్థానికులు గమనించి తహసిల్దార్ హరినాథ్ రెడ్డికి సమాచారం అందించారు. తహసిల్దార్ తన రెవెన్యూ సిబ్బందినీ వీఆర్వో నాగేం ద్రను సంఘటన స్థలానికి పంపించి జెసిబి, ట్రాక్టర్లను వెనక్కి పంపించారు. అయితే ఆ టిడిపి నేత ఒక సర్వే నెంబర్ చెప్పి గత 20 సంవత్సరాలుగా ఈ భూమి నా అనుభవంలో ఉందని చెప్పారు. కాగా రెవెన్యూ సిబ్బంది అతను చెప్పిన సర్వేనెంబర్ ప్రకారం ఆ చదును చేస్తున్న భూమినీ పరిశీలించగా రెవె న్యూ రికార్డులలో ఎటువంటి అనుభవంలో లేదని తేల్చి చెప్పడంతో సైలెంట్ అయిపోయారు. రెవెన్యూ రికార్డులు పరంగా అతనికి ఎటువంటి సంబంధం లేదని వీఆర్వో నాగేంద్ర తేల్చి చెప్పడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డాడు. అంతేకాకుండా టిడిపి నేతలు ఇష్టానుసారంగా పాపాగ్ని నదిలో ఇసుకను, గ్రావెల్ మట్టిని తరలిస్తున్నా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. స్థాని క రైతులు, ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదనీ వాపో తున్నారు. ఈ విషయంపై తాహసిల్దార్ హరినాథ్ రెడ్డిని వివరణ అడగగా చదును చేస్తున్న భూమి ప్రభుత్వ భూమి అని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నేడు మల్లెలమ్మ తల్లి 13వ వార్షికోత్సవం



వేంపల్లె, మేజర్‌న్యూస్: సోమవారం ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ లో ఉన్న మల్లెలమ్మ తల్లి 13వ వార్షికో త్సవం ఘనంగా నిర్వహిం చనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపా రు. ఉదయం ఎనిమిది గంటలకు అమ్మవారు అభిషేకం, కుంకుమా ర్చన తదితర కార్యక్రమాలు ఉంటా యన్నారు. అలాగే ఆలయ ప్రాంగ ణం నందు కడప రిమ్స్ హాస్పిటల్ మరియు కాలేజీ యాజమాన్యం వారి ఉమ్మడి సహాయ సహకారాలతో రక్త దాన శిబిరం ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమం లో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రక్తదానంలో పాల్గొన దలుచుకున్నవారు 8106473271 నంబర్ను సంప్రదించాలని తెలిపా రు. సాయంత్రం ఐదు గంటల నుండి ఆర్కే వ్యాలీ క్యాంపస్ పురవీధుల గుండా అమ్మవారి గ్రామోత్సవం ఉంటుందన్నారు.

# ఘనంగా గెట్ టుగెదర్ కార్యక్రమం

### సరస్వతి విద్యా మందిరంకు లక్ష రూపాయలు విరాళం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందులలో పార్నపల్లె రోడ్డులో ఉన్న శ్రీ సరస్వతి విద్యా మందిరంలో ఆదివారం గెట్ టుగెదర్ ఫంక్షన్ లో 1981 పదవ తరగతి మరియు 1983 ఇంటర్మీడియట్ విద్యార్థుల బ్యాచ్ పులివెందుల ప్రభుత్వ జూనియర్ కళాశాల చదివిన పూర్వ విద్యార్థులు కలిసి పులివెందుల ఫ్రెండ్స్ పేరుతో ఒక గ్రూప్ గా సమావేశం విజయవంతం చేయడం జరిగింది. ఈ ఫంక్షన్ లో బ్రాహ్మణ పల్లి వాసి కొప్పుల ప్రభాకర్ రెడ్డికి (హెూస్పేట్) గౌరవ డాక్టరేట్ వచ్చినందుకు ఘన సన్మానం చేయడం జరిగింది. అదే విధంగా యాగంటి మల్లేశ్వర రెడ్డికి ఏయస్పీగా ప్రమోషన్ రావడం వలన, జేయన్ టీయూ మెకానికల్ బ్రాంచ్ హెడ్ ప్రొఫెసర్ శ్రీ వెన్నపూస వేణుగోపాల రెడ్డికి బెస్ట్ ఇంజనీర్ అవార్డ్ వచ్చినందుకు ఘన సన్మా నం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మన బ్యాచ్ అందరూ కలిసి శ్రీ సరస్వతి విద్యా మందిరం లో కొన్ని నిర్మాణ పనులకు లక్ష రూపాయలు పైగా జమ చేసి స్కూల్ కమిటీకి అందజేయడం జరుగుతుందని తెలుపుతూ ఫంక్షన్ విజయవంతం చేసిన మిత్రులు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యార్థులతో వెట్టి చాకిరి చేయిస్తున్న పూజ స్కూల్ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి

### సిపిఐ జిల్లా సమితిసభ్యుడు ప్రసాద్ డిమాండ్



మ్మలమడుగు మేజర్‌న్యూస్: పూజ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల తో లక్షల ఫీజులు కట్టించుకొని విద్యాబుద్ధులు నేర్పించుకోకుండా వారితో వెట్టి చాకిరి చేయించడం చాలా దారుణం అని సిపి ఐ జిల్లా సమితి సభ్యుడు ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఆయన పూజస్కూల్ సందర్శించి విలేకరు లతో మాట్లాడాలి గోడలకు రంగురంగులు బొమ్మలు వేయించి విద్యార్థు లు తల్లిదండ్రులు ఆకర్షించే విధంగా చేసి లక్షల ఫీజులు దండుకొని వారికి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన యాజమాన్యం గేటు దగ్గర వాచ్మెన్ లాగా వాడుకోవడం ఇది క్షమించరాని నేరమని. విద్యాశాఖ అధికారులు కళ్ళుండి గుడ్డివాడిలా వ్యవహరించడం చాలా దారుణం ఉన్నారు. బహిరంగంగా విద్యార్థుల చేత చాకిరి చేయిస్తున్న అధికారులు చూస్తూ ఉండడం చాలా దారుణం అన్నారు ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బాలకార్మి కులను బడిలో చేర్పించాలని ప్రయత్నం చేస్తుంటే పూజా స్కూల్ యాజ మాన్యం విద్యార్థులు కార్మికులుగా వాడుకోవడం దారుణం అన్నారు యాజమాన్యాన్ని అరెస్టు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు అధికారులు డిమాండ్ చేశారు

# కేజీబీవీ ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేయాలి

### ఎస్టియు నాయకులు చంద్రహాసిరెడ్డి కృష్ణారెడ్డి




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కస్తూర్బా గాంధీబాలికల విద్యాలయం (కెజిబివి)లలో పనిచేస్తున్న ఉద్యోగుందరికీ వెంటనే ఎమ్‌టియస్‌ను (వింటైమ్ స్కేల్) అమలుచేయాలని ఎస్టీయు రాష్ట్రకౌన్సిలర్ ఓ.చంద్రహాసరెడ్డి, రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు జరిగిన కార్యకర్తల సమావేశంలో చంద్రహాస రెడ్డి, క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ, బాలికల విద్యాభివృద్ధికోసం ఏర్పాటుచేసిన కేజీబీవీలలో పనిచేస్తున్న సిఆర్టీలు, పీజీటిలు, స్పెషల్ ఆఫీసర్లు, బోధనేతర సిబ్బందికి ఉద్యోగ భద్రత, ఆర్థిక భద్రత లేకపోవడం అన్యాయమన్నారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధిలో కేజీబీవీలో చదివే విద్యార్థులు అనేక జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణిస్తున్నారన్నారు. పిల్లలు విద్యతో పాటు అన్ని రంగాలలో ముందుండాలని అహర్నిశలు శ్రమిస్తున్న కేజీబీవీ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు.ఎం టి ఎస్ అమలు కోసం గత ప్రభుత్వం జీవోలను జారీ చేసినప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. అదేవిధంగా కేజీబీవీలకు వార్డెన్ పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలకు వర్తించే అన్ని రకాల సెలవులు కేజీబీవీలకు కూడా వర్తింపజేయాలని, హెల్త్ కార్డులు,మెడికల్ రీయింబర్స్మెంట్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కెజీబీవి ఉద్యోగులతో కలిసి ఉద్యమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు పి.రమణారెడ్డి, యు.సుబ్రమణ్యం,జిల్లానాయకులు ఎల్.పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులు,మూల రామక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీమ ఖ్యాతిని చాటేలా రచయితల సంఘం మహా సభలు

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి




కడప కల్చరల్ మేజర్ న్యూస్: ఫిబ్రవరి 8.9 తేదీలలో నిర్వహించబోయే వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం మహాసభలకు సంబంధించి సన్నాహక సమావేశాన్ని ఆదివారం ఎర్రముక్కపల్లె లోని సిపి బ్రౌన్ గ్రంథాలయంలో నిర్వహించారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 8 ,9 తేదీలలో చేయబోయే జిల్లా రచయితల సంఘం మహా సభలు రాయలసీమ సాంస్కృతిక సాహిత్య ఖ్యాతిని చాటేలా నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశాలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాజీ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగార్జున రెడ్డి పూర్వ అధికార భాషా సంఘం అధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్ లను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో రాయలసీమ సాహిత్య అధ్యయనంపై సదస్సులు, కవి సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ముఖ్యంగా ఈ మహాసభలలో యువతకు , విద్యార్థులకు అధిక ప్రాధాన్యం ఉంటుందని అన్నారు తెలిపారు ఈ సదస్సులకు శలాక రఘునాధ శర్మ, కొలకలూరి ఇనాక్ ,బేతవోలు రామబ్రహ్మం, కసిరెడ్డి వెంకటరెడ్డి , కాత్యాయని విద్మహే లాంటి ప్రము ఖ సాహితీ వేత్తలను ఆహ్వానిస్తు న్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైయస్సార్ జిల్లా రచయితల సంఘం రెండవ మహాసభలను ఏ విధంగా నిర్వహించాలో కార్యక్రమా విధివిధానాలను తెలియజేస్తూ సభ్యులకు దిశ నిర్దేశం చేసాడు.జిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని, ప్రధానకార్యదర్శి జింకాసుబ్ర హ్మణ్యం సంయుక్త కార్యదర్శులు డా భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డా. పొదిలి నాగరాజు, భూమిరెడ్డి స్వరూప రాణి, కోశాధికారి డా. రెడ్డి శేఖర్ రెడ్డి, సభ్యులు డా.జి.వి.సాయి ప్రసాద్,డా. వెల్లాల వెంకటేశ్వర చారి , డా. తవ్వా వెంకటయ్య, డా.అనుగూరు చంద్రశేఖర్‌రెడ్డి, డా.పెద్దిరెడ్డి నీలవేణి, పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని దంపతులను జిల్లా రచయితల సంఘ అధ్యక్షుల తోపాటు సభ్యులందరూ ఘనంగా సత్కరించారు

# ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి



కేవిపల్లి మేజర్‌న్యూస్ పులిచెర్ల మండలం రెడ్డివారి పల్లి పంచాయతీ తురక పేటకు చెందిన షఫీ అల్లా (44) ఆదివారం ఉదయం తన కుటుంబ సభ్యులతో ప్రశాంత వాతావరణంలో కొద్దిసేపు గడుపుదామని కె.వి పల్లి మండలంలోని అడవిపల్లె రిజర్వాయర్ వద్దకు చేరుకున్నారు అయితే విధి వక్రీంచింది షఫీ నీటిలో ఈత ఆడుతున్న సమయంలో నీటిలో ఊపిరాడక మునిగిపోవడంతో కుటుంబ సభ్యులు గమనించి కేకలు వేయడంతో స్థాని కులు వచ్చి ఒడ్డుకు తీసుకువచ్చి అతను మింగిన నీళ్లను తీసే ప్రయత్నం చేశారు వారి వల్ల కాక పోవడంతో స్థానికుల సహాయంతో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారని కుటుంబ సభ్యులు తెలిపారు ఈ మేరకు కేవీ పల్లి ఎస్ఐ చిన్న రెడ్డప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు షఫి అల్లా పులిచెర్ల మండలంలో రెడ్డివారిపల్లి వాటర్ షెడ్ చైర్మన్‌గా ఇటీవల నియమితులయ్యారు.

## కురబల సంక్షేమానికి నూతన డైరెక్టర్లు కృషి



మదనపల్లె, మేజర్ న్యూస్ : ఏపీ కురబ కార్పొరేషన్ డైరెక్టర్లుగా ఉమ్మడి చిత్తూరు జిల్లాల నుండి వెంకట రమణ, రాజగోపాల్, రమణ, సుబ్రహ్మణ్యం గౌడ ఎంపిక కావడం శుభపరిణామమని కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లెరెడ్డి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. నూతన డైరెక్టర్లను ఆదివారం బెల్లెరెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా బెల్లె రెడ్డి ప్రసాద్ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కురబల ప్రాబల్యాన్ని గుర్తించి సీఎం చంద్రబాబునాయుడు కురవ కార్పొరేషనులో నలుగురికి డైరెక్టర్లుగా చోటు కల్పించడం జరిగిందన్నారు. కురబలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పి స్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశమేనని స్పష్టం చేశారు. నూతన డైరెక్టర్లు కురబల సంక్షేమానికి కృషి చేయాలని, కార్పొరేషన్ ద్వారా అర్హులైన కురువలకు విరివిగా రుణాలు అందేలా చూడాలని పిలుపు నిచ్చారు. కురబలకు అధిక ప్రాధాన్యత నిస్తున్న తెలుగుదేశం పార్టీకి మన మంతా రుణపడి ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు.

## దాతృత్వానికి ప్రతీక రతన్ టాటా..

### డాక్టర్ జయ భాస్కర్ రావు




నందలూరు మేజర్‌న్యూస్: నందలూరు మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నాగిరెడ్డిపల్లి గ్రంథాలయము నకు " లిసక్సెస్ ప్రిన్సిపల్స్ ఆఫ్ రతన్ టాటా "మరియు" అమ్మ డైరీలో కొన్ని పేజీలు "లి పుస్తకములను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విభ ఎరిడేట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ బచ్చు జయ భాస్కరరావు అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ రతన్ టాటా గారి జీవితం పలువురు ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన గొప్ప మాన వతా వాది , దానశీలి చారిటీస్ ద్వారా వారి ఆదాయంలో 60 శాతం పేదలకు పంచిపెట్టిన మహానుభావుడని టాటా పుస్తకాన్ని ఆవిష్కరించడం తన అదృష్టం గా భావిస్తున్నాను అని తెలియజేశారు. తదుపరి మన్నెం రామమోహన్ ఎస్ఐ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ " అమ్మ డైరీలో కొన్ని పేజీలు " పుస్తకము ప్రస్తుతం చాలా పాపులర్ అయి లక్ష కాపీలు అమ్ముడు అయిందని, ఇప్పటి డిజిటల్ ట్రెండ్‌లో కూడా ఇంత పాపులర్ అయిన పుస్తకము ఇదేనని కాబట్టి ఈ రెండు పుస్తకములను నేటి నుంచి నాగిరెడ్డిపల్లి గ్రంథాలయంలో అందు బాటులో ఉం చడం జరిగిందని పాఠకులు చదివి వినియోగించుకోవల సిందిగా తెలియ జేశారు. కార్యక్రమంలో డాక్టర్ జయభాస్కరరావు, రామమోహన్, మణి యాదవ్, రాము, రాజాచారి, హరి, సురేష్ వెంకటేశులు పాల్గొనడం జరిగింది.

## బీసీ కాలనీలో తాగునీటి పరిష్కారం



రామాపురం మేజర్ న్యూస్ : మండలంలోని నల్లగుట్ట పల్లి గ్రామం బీసీ కాలనీ లో తాగునీటి నీటి కొరత వల్ల ఆ గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతుండడంతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆయన ఆదేశాల మేరకు నూతనంగా నీటి సౌకర్యం కోసం దేరంగుల శ్రీనివాసులు సొంత నిధులతో బోరు వేశారని ఈ బోర్ లో రెండు న్నర ఇంచెలు నీరు పడడంతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారమైందని నల్లగుట్టపల్లె టిడిపి నాయకులు ఎస్ఆర్ ఆంజనేయ రెడ్డి, రాసాని శ్రీనివాసులు, సూరం శివారెడ్డి అయోధ్యపురం పట్టాభిరెడ్డి, గంగిరెడ్డీ తెలిపారు. ఈ కార్య క్రమంలో అయ్యప్ప చప్పిడి వెంకి, చప్పిడి రామ్మోహన్, చప్పిడి కృష్ణమూర్తి పాల్గొ న్నారు. ముఖ్యఅతిథిగా టీడీపీ నాయకులు గాలివీటి సురేందర్ రెడ్డి. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరిం గ్ కమిటీ సభ్యులు వెంకటరమణలు హాజరై పూజలు నిర్వహించి ప్రారంభించారు.

## రోడ్డుకు వంతెన ఏర్పాటు చేయాలి



రామాపురం మేజర్‌న్యూస్: మండలంలోని కసిరెడ్డి గారి పల్లి పంచా యతీ కడవకూటివాండ్ల పల్లెకు వెళ్లి దారిలో వర్షపు నీరు వచ్చి కొట్టుకొని పోవ డంతో బ్రిడ్జి దెబ్బతినిందని ఆ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కొరివి ధనుం జయ గంజికుంట నాగరాజు తెలిపారు. గ్రామంలో నుంచి జాతీయ రహ దారిపైకి టూవీలర్లు గాని వెళ్లాలంటే కల్వర్టు పక్కన గుంతలు పడ్డాయి అలాగే తారు రోడ్డు ఇరువైపులా తారు రోడ్డు కోసం పోవడం వాహనదారులు ఇబ్బం దులు పడుతున్నారని వెంటనే కల్వర్టును రోడ్డు ఇరువైపులా మట్టి వేయాలని వారు కోరారు.

## బైపాస్ రోడ్డులో కారును ఢీకొన్న లారీ

### - ఆరుగురికి తీవ్ర గాయాలు

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె బైపాస్ రోడ్డులోని రాయల్ వుడ్ షో రూమ్ వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురికి తీవ్ర గాయాలు కాగా వారిలో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఘటనకు సంబంధించి రెండవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆళ్లగడ్డకు చెందిన ఇద్దరు,బెంగళూరుకు చెందిన ముగ్గురు,మదనపల్లికి చెందిన మరో వ్యక్తి మొత్తం ఆరుగురు కలిసి మదనపల్లె బసినికొండలోని ఓ కళ్యాణ మండపంలో జరుగుతున్న వివాహానికి వెళ్లారు. వివాహానంతరం కారులో బెంగళూరుకు బయలుదేరారు. మార్గమధ్యం లోని ముంబై టు చెన్నై జాతీయ రహదారి,రాయల్ వుడ్ షోరూం సమీపంలో టమాటో లోడుతో వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఆరుమంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు బాధితు లను 108లో మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుం టున్నారు. కాగా గాయపడ్డ వారిలో గీతేశ్ రెడ్డి,చంద్రశేఖర్,అనిల్ కుమార్, సోమశేఖర్, హఫీజ్, సాయికుమార్ ఉన్నారు. వీరిలో సాయికుమార్, హఫీజ్ సహా తక్కిన వారంతా తీవ్రంగా గాయపడటంతో వారిని బెంగుళూరుకి తరలిం చారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ రామచంద్ర తెలిపారు.





## బిజెపి బూత్ కమిటీ ఎన్నిక నిర్వహణ



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ బిజెపి గత బూత్ కమిటీ ఎన్నిక ఒంటి మిట్ట మండలం చెర్లోపల్లె గ్రామ బూత్ కమిటీ వార్డ్ నెంబర్ 58 బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ బూత్ కమిటీ వార్డు అధ్యక్షుడిగా ఎస్వీ ప్రతాపరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమము మండల బిజెపి అధ్యక్షుడు బాలరాజు. శివరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు పోతుకుంట రమేష్ నాయుడు వచ్చి మాట్లాడుతూ పార్టీని సంస్థా గతంగా బలోపేతం చేసే దిశలో క్రియాశీలక సభ్యత్వం నిర్వహించి అనంతరం ప్రతి పోలింగ్ బూతు అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పాతిక లక్షల సభ్యత్వం పూర్తి చేసుకుందని ఈనెల చివరికల్లా మం డల కమిటీలు జనవరి కల్లా జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి నూతన కమిటీలు ఎన్నుకో బతాయన్నారు. అందులో భాగంగానే అన్ని బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహిస్తు న్నామని తెలియజేశాడు. రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని కార్య వర్గ సభ్యులకు తెలియజేశాడు. దేశంలో కానీ రాష్ట్రంలో కానీ వేరే పార్టీలో ఇటు వంటి విధానం ఉండదని ఒక భారతీయ జనతా పార్టీలోనే ఈ విధానం అమలులో ఉంటుందని మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి బూత్ కమిటీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి మాజీ అధ్యక్షుడు పాటూరు .గంగిరెడ్డి, పాపయ్య, గురూజీ వర్మ, నరసింహులు, పెద్ద అప్పయ్య ,లక్ష్మిరెడ్డి, వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# హసనాపురం గ్రామానికి బస్సును నడపాలి

### జనసేన నాయకుడు పప్పిరెడ్డి మహేశ్వర రెడ్డి

రామాపురం మేజర్ న్యూస్: రాయచోటి నుంచి హసనాపురం దాని చుట్టుపక్కల ఐదు గ్రామాలకు సంబంధించిన ప్రజలు విద్యార్థులు శివాలయం వచ్చే భక్తులకు బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి వెళ్లగా వెంటనే ఆయన ఆదేశాల మేరకు రాయచోటి నుంచి హసనాపురం గ్రామానికి బస్సు సర్వీస్ ను ఏర్పాటు చేశారని జనసేన నాయకుడు పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామాపురం మండలంలోని హసనాపురం గ్రామానికి సంబంధించి ఐదు గ్రామాల ప్రజలు బస్సులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయంపై మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని ఆయన వెంటనే బస్సు సర్వీసును నడిపే విధంగా ఏర్పాటు చేశారన్నారు. శనివారం మాత్రమే బస్సు సర్వీసు గ్రామాలకు వచ్చిందని ఆది వారం ఉదయం నుంచి బస్సు సర్వీస్ రద్దు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆర్టీసీ ఆర్.ఎం కూడా ఫోన్ ద్వారా తెలియ జేశానని అన్నారు. రాయచోటి డిఎం కు ఫోన్ చేస్తే రద్దు చేశారని చెప్పి అడిగిన దానికి ఏమీ సమాధానం చెప్పలేదన్నారు. బస్సు సర్వీసును నడపకపోతే రాయ చోటి కడపకు చదువుకోవడానికి వెళ్లాలన్న సమయానికి బస్సులు లేక ఇబ్బం దులు పడుతున్నారన్నారు. డిఎం బస్సు సర్వీసును రద్దు చేయడంతో విద్యా ర్థులు ప్రజలు ఆలయ భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన అన్నారు. బస్సు సర్వీస్ నడపాలని లేనిపక్షంలో ధర్నా చేస్తామన్నారు.

## మిట్స్ వైస్ ప్రిన్సిపాల్ (అకాడమిక్స్)కి ఎక్సలెన్స్ ఇన్ లీడర్‌షిప్ అవార్డు



కురబలకోట, మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్)గా పనిచేస్తున్న డాక్టర్ పి.రామనాథన్‌కు చెన్నైలోని ఇన్స్పైర్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ వారు ఎక్సలెన్స్ ఇన్ లీడర్ షిప్ అవార్డును అంద జేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆర్ట్స్, మేనేజ్ మెంట్మెడికల్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ సైన్స్‌పై రెండవ అంత ర్జాతీయ కాన్ఫరెన్స్ అవార్డుల కార్యక్రమంలో ఈ అవార్డును అందజేసినట్లు ఆయన అన్నారు. అకడమిక్స్‌లో డాక్టర్ పి.రామనాథన్ చేసిన కృషికి గాను ఈ అవార్డును అందజేసినట్లు ఆయన అన్నారు.అవార్డు పొందిన డాక్టర్ పి.రామనాథన్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## 50 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న గుండవారిపల్లి రోడ్డు



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : తమ్మల్లపల్లి నియోజకవర్గం మొలకలచెరువు మండలంలోని దాసిరెడ్డిగారి పల్లి, గుండా వారి పల్లి రోడ్డు 50 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నది. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి గ్రామం లోనూ సిసి రోడ్లు, ప్రతి పల్లెకు తారురోడ్డు నిర్మాణము చేపట్టింది కూటమి ప్రభుత్వం. గుండావారి పల్లి తారు రోడ్డు నిర్మాణానికి నాంది పలికిన కూటమి నాయకులు.ఈ కార్య క్రమంలో నాయిని చెరువు పల్లి సర్పంచ్ సంధ్య జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అరుణాచంద్రా, కలమూరిరామప్ప, వెంకటరెడ్డి, గుండాల నారాయణ, కదిరప్ప, రామాంజులు, నారాయణస్వామి, మాజీ సర్పంచ్ ఎర్రగుడి సురేష్, కె.వి నాగిరెడ్డి, నాగభూషణ,రామచంద్ర, పజులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పుట్టినరోజు సందర్భంగా పాపను ఆశీర్వదించిన పంతగాని



రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వేకోడూరు నియోజక వర్గం, పుల్లంపేట మండలం అనంతయ గారి పల్లి చెందిన పోలి శివ కుమార్ శిరీష పుత్రిక మొదటి పుట్టినరోజు సందర్భంగా వారి పాపను ఆశీర్వ దించిన రైల్వే కోడూరు తెలుగు దేశం పార్టీ యువ నాయకులు, రాష్ట్ర సంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ శు భాకాంక్షలు తెలియ జేశారు. స్థానిక ప్రజలు , తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపు మేరకు ఈ కార్యక్రమానికి హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తో కలిసి పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రథమ మహాసభ జయప్రదం చేయండి





చిట్వేలి మేజర్ న్యూస్ చిట్వేల్ మండలం స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నమయ్య జిల్లా మహాసభ కరపత్రాలను ఆవిష్క రించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్య దర్శులు లతీఫ్, దీవిన్ మాట్లాడుతూ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అన్నమయ్య జిల్లా మొదటి మహాసభ 55 సంవత్సరాల తర్వాత డిసెంబర్ 21, 22న మదనపల్లి పట్టణంలో ఎస్ఎఫ్ఐ మహాసభ నిర్వహించబోతున్నం. ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్ కోసం అధ్యయన పోరాటం నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలుగా 1970 డిసెంబర్ 30,31న కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో స్థాపించడం జరిగింది. ఈ మహాసభ మదన పల్లి వేదిక కానున్నది. విద్య వ్యాపారీకరణ, కేంద్రీకరణ, కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తూ విద్యారంగ పరిరక్షణ, శాస్త్రీయ విద్యా విధానం, విద్యహక్కు చట్టం అమలు, యూనివర్సిటీ గ్రాంట్స్ పెంపు, సంక్షేమ హాస్టళ్ళలో మౌలిక వసతులు, అద్దె భవనాల స్థానంలో సొంత భవనాల నిర్మాణంకై, పాఠశాలల్లో మౌలిక వసతులకై, మనబడి-మన భవిష్యత్తు మధ్యలో నిలిచిపోయిన పనులు పూర్తి చేయాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదలకై అనేక పోరాటాలు నిర్వహిస్తున్నది. కరపత్రాలు ఆవిష్కరణలో చిట్వేల్ మండలం ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదర్శ్, రూప, మల్లిక, సంజన ,రూపేష్ , సంతోష్, జేస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకేపాటి అమర్నాథ్‌ని కలిసిన కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరు వైయస్సార్సీపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి 22వ తిరు మల మహా పాదయాత్ర ప్రారంభమై రెండవ రోజు సందర్భంగా ఈ రోజు మధ్యాహ్నం శెట్టి గుంట లక్ష్మీగారి పల్లి జడ్పీ హైస్కూల్ నందు వారిని కలిసిన వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఎమ్మెల్సీ రాం చంద్రరెడ్డి, ఈ కార్యక్రమంలో గుణిశెట్టి రమేష్, లక్కీరెడ్డి రాజారెడ్డి,గల్లా శ్రీను, నగిరిపాడు శివారెడ్డి,శంకర్ రేడ్డి పాల్గొన్నారు.

## గుంజనేరులో గుర్తు తెలియని మృతదేహం



రైల్వేకోడూరు(రూరల్)మేజర్ న్యూస్ రైల్వేకోడూరు మండలంలోని గుంజనేరులో ఆదివారం గుర్తు తెలియని మృతదేహం కనిపించింది.ఏరులో మృతదేహాన్ని గుర్తించిన స్థానికలు స్థానిక పోలీసులుకు సమాచారాన్ని అందించారు.రైల్వే కోడూరు సమీపంలో ఉన్న గుర్రప్పపాలెం ఎస్టీ కాలనీకి చెందిన వ్యక్తిగా అనుమానం ఉందని స్థానికులు తెలిపారు.ఎస్టి కాలనీలో గత మూడు రోజులుగా ఒక వ్యక్తి కనిపించలేదని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు విచారణలో ఈ మృత దేహం ఎవరిదో తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆలయానికి కంచు గంట వితరణ




సుండుపల్లి మేజర్ న్యూస్ మండల పరిధిలోని ముడుంపాడు క్రాస్‌లో నిర్మించిన అనంతపురమ్మ ఆలయానికి ఓ భక్తుడు కంచు గంట వితరణ చేశారు.మండల పరిధిలోని జి రెడ్డివారిపల్లె పంచాయతి కొరివివాండ్లపల్లెకు చెందిన వై వెంకటరమణ కుటుంబ సభ్యులు ఏడు కిలోల బరువుగల కంచు గంటను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

## మండల సర్వసభ్య సమావేశం హాజరుకానున్న రాష్ట్ర చైర్మన్ కె కె



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం 9వ తేదీ సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరగనుంది ఈ సమావేశానికి చిట్వేలి మండల వాసి ప్రజలందరి ఆపద్బాంధవుడు నీతి నిజాయితీ నమ్మకం విశ్వాసంకు చిరునామా కలిగిన రాష్ట్ర స్థాయి గ్రామీణ అభివృద్ధి పరిశ్రమల చైర్మన్ కె కె మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కానట్లు కూటమి నాయకులు తెలియజేశారు ఆయనకు అపురూప స్వాగతం పలకడానికి చిట్వేలి తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి భారీ ఏర్పాటు చేస్తున్నట్లు విశ్వసినీయ సమాచారము సామాన్య కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర చైర్మన్ వరకు ఎదిగిన ఆయన చిట్వేలే సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా కృషి చేయాలని చిట్వేలి ప్రజలు కోరుకుంటున్నారు చిట్వేలి కోడూరు రోడ్డు పనుల త్వరితగతిన పూర్తి చేయడం చిట్వేలులో మంజూరైన జూనియర్ కళాశాలకు ప్రత్యేక భవనాన్ని ఏర్పాటుకు కృషి చేయడం ముఖ్యంగా చిట్వేలి ప్రజలకు తీరని కలగా మిగిలిన ఆటస్థలం లాంటి సమస్యల పైన ఆయన కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు

## బిజెపి ఆధ్వర్యంలో బూత్ కమిటీల ఎన్నిక

**పోతు గుంట రమేష్ నాయుడు**



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ ఒంటిమిట్ట మండలం నడింపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చెర్లోపల్లి బూత్ నెంబర్ 58 అధ్యక్షుడిగా %ం.జ% ప్రతాపరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు గారి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తే దిశలోనే సభ్యత్వం క్రియాశీలక సందర్భంగా నిర్వహించి అనంతరం ప్రతి పోలింగ్ బూత్ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది రాష్ట్రంలో ఇప్పటికే పాతిక లక్షల సభ్యత్వం పూర్తిచేసుకున్నదని ఈనెల చివరకల్లా మండల కమిటీలు జనవరి నెలలో జిల్లా కమిటీ నూతన రాష్ట్ర కమిటీలు ఎన్నుకోబడతాయని దాంట్లో భాగంగానే అన్ని పోలింగ్ బూత్ కమిటీలు ఎన్నిక నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని ఉద్దేశంతో రాష్ట్రంలో దేశంలో వేరే ఒక పార్టీలో ఇలాంటి సిస్టం లేదని కేవలం ఒక భారతీయ జనతా పార్టీలోనే ఇలా బూత్ అధ్యక్షులు మండల అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులకు ఎన్నిక నిర్వహించి ఎన్నుకోవడం జరుగుతుంది అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గంగిరెడ్డి బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ పాపయ్య బిజెపి నాయకులు గురూజీ వర్మ ఒంటిమిట్ట ఎల్లయ్య బుజ్జి శెట్టిపల్లి నర్సింలు పెద్ద అప్పయ్య లక్ష్మిరెడ్డి వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి పై వేటు!

వేంపల్లె మేజర్ న్యూస్: ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగిపై ఆర్జీయూకేటీ అధికారులు వేటు వేసినట్లు తెలిసింది. ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటిపై యూనియన్ నాయకులతో కలిసి అసత్య ఆరోపణలను అవుట్ సోర్సింగ్ ఉద్యోగి చేయించడంతో ట్రిపుల్ ఐటి అధికారులు అరోపణలపై నిజనిర్ధారణ కమిటీని వేయడం జరిగింది. నిజ నిర్ధారణ కమిటీ విచారణ చేయడంతో యూనియన్ నాయకులతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి తప్పుడు అరోపణలు చేయించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ట్రిపుల్ ఐటీలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగిపై క్రమ శిక్షణ చర్యల్లో భాగంగా తొలగించినట్లు తెలిసింది. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు వేస్తున్న ఏజెన్సీకి కూడా రిపోర్టును పంపినట్లు ట్రిపుల్ ఐటి అధికారులు తెలిపారు. అలాగే క్యాపస్ అవరణంలో ఉన్న క్వార్టర్స్ ను కూడ నిర్ణీత గడువులోగా ఖాళీ చేయాలని అధికారులు అదేశించినట్లు సమాచారం.

# విలేకర్ల ఇండ్ల స్థలాల విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా

## మండల టిడిపి అధ్యక్షులు, ప్రాతికేయుల గౌరవ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : మండలంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, యూట్యూబ్ చానల్లో విలేకరుల సంఘ సభ్యులకు ఇంటి స్థలాలను కేటాయించే విషయంపై మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్తానని మండల టిడిపి అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నూతన గౌరవ అధ్యక్షులుగా మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డిని మండల ప్రాతికేయుల అధ్యక్షులు లెక్కల సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం తెలుగుగంగ అతిథి గృహం నందు మండల ప్రాతికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని మండల పాత్రికేయుల అధ్యక్షులు లెక్కల సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు, అంబిశెట్టి వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి లక్కినేని శికామణి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రజల సమస్యల పట్ల మాకు కేటాయించిన పరిధిలో ప్రజలకు మా వంతు సహకారం అందిస్తామని ఇందుకోసం మా వంతు కృషిగా మేము పూర్తిస్థాయిలో పనిచేస్తాము ఎందుకు మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు కూడా మాకు సహరిస్తారని మేము తీర్మానం చేస్తున్నాము. ప్రభుత్వం మంజూరు చేసే వివిధ పథకాలకు సంబంధించిన వివిధ పథకాలను అక్రియేషన్ కలిగిన విలేకరులకు మొదటి ప్రాధాన్యతగా ఉంటుందని తదుపరి మిగిలిన వారికి ప్రాధాన్యత కలిగించటం జరుగుతుందని అధ్యక్షులు కోరారు. అనంతరం



గౌరవ గౌరవ అధ్యక్షుగా గా టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ప్రస్తావిస్తూ పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి లాంటివారని వారికి ప్రభుత్వం ద్వారా అందవలసిన ఎలాంటి పథకాలు అయినా అందే విధంగా నా వంతు కృషి చేస్తానని వారు అన్నారు. అలాగే మండలంలోని పాత్రికేయులు అందరికీ మండల పరిధిలోని పాత్రికేయులు అందరికీ స్థలాలను కేటాయించడానికి మైదుకూరు శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీమ జిల్లాల అభివృద్ధి కోసం అందరం కలిసి పోరాటం చేయాలి

## అఖిలపక్ష నాయకులుపిలుపు



కడప ఎర్రముక్కపల్లె, మేజర్‌న్యూస్: వెనుకబడిన సీమ జిల్లాల అభివృద్ధి కోసం, రాజకీయ పార్టీల కతీతంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి తెచ్చే విధంగా పోరాటాలు చేయాలని అఖిలపక్ష కమిటీ కన్వీన ర్ బి నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి,రా యలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరధ రామిరెడ్డి, జన విజ్ఞాన వేదిక వాసు నాయకులు సుధాకర్ రెడ్డి, పూల పెద్దిరెడ్డి,మాగుంట గోపాల్ రెడ్డి, కుమార్ రెడ్డి, మాలకొండయ్య తదితరులు పిలుపునిచ్చారు. ఆదివారం కడప నగరంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ విభజన చట్ట ప్రకారం కడప జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన ఉక్కు పరిశ్రమ కై ఏ ఒక్క పార్టీ కూడా చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు జరిగితే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఉక్కు పరిశ్రమ మూడు ప్రదేశాలలో భూమి పూజ జరిగింది కానీ నిర్మాణ పనులు మాత్రం జరగకపోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు హామీలకి పరిమితం అవుతున్నారు తప్ప రాయలసీమ అభివృద్ధి కోసం ఏమాత్రం చిత్తశుద్ధితో పనిచేయలేదని అన్నారు. అంతేకా కుండా ఎన్నో ఏళ్లుగా కడప బెంగ ళూరు రైల్వే పనులు జరగడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తిసుకొని త్వరగతిన రైల్వే పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి రాయలసీమ ప్రాంతాల ప్రజలకు, రైతులకు తాగు, సాగునీరు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని వారు కోరారు. రాయలసీమతో పాటు నెల్లూరు ప్రకాశం జిల్లాలు వెనుకబడిన ప్రాంతాలు అనాదిగా అన్ని రంగాలలో న్యాయనికి గురి అవుతున్నాయని నేటికీ అత్యధిక జనాభాకు జీవనాధారమైన వ్యవసాయానికి సాగునీరు త్రాగునీరు అందుబాటులో లేని కారణంగా ఈ ప్రాంతాల ప్రజలు జీవన ఉపాధి కొరకు బెంగుళూరు, ముంబై, చెన్నై, హైదరాబా దు,బెజవాడ లాంటి ప్రాంతాలు కాకుండా గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్లే పరిస్థితి ఉందని వారు వాపోయారు రాష్ట్రంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన అందరిని గాలేరు- నగరి, హంద్రీనీవా, వెలుగొండ, శ్రీశైలం కుడి కాలువ సోమశిల హై లెవెల్ ఎత్తిపోతల పథకం, తెలుగు గంగ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా మొండిచేయి చూపించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి, కృష్ణ, పెన్నా నదుల అనుసంధా నాల గురించి పదేపదే ప్రస్తావిస్తు న్నారని, అనుసంధానం వల్ల వందల టీఎంసీల నీరు సముద్రపా లవుతున్నాయని, కృష్ణానది నీలు సముద్రపాలు కాకుండా ఉండేం దుకు, గాలేరు నగరి హంద్రీనీవా వెలుగొండ తెలుగు గంగ శ్రీశైలం కుడికాలువ సాగునీటి ప్రాజెక్టులను తొందరగా పూర్తి చేసి రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల రైతులకు నీటినందించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాసులు, రమణయ్య, అశోక్,గోపాల్ రెడ్డి, సిఆర్వి ప్రసాద్, సగిలి గుర్రప్ప, సుబ్బరా యుడు, జయవర్ధన్,శంకర్,పెద్దారెడ్డి,అంజి, దస్తగిరి, సగిలి రాజేంద్ర ప్రసాద్ లెనిన్ ప్రసాద్, శివారెడ్డి,గోపాల్, ఓబులేష్ యాదవ్,దాదా పీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌సిపి 9వ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

## రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి




కడప అర్బన్, మేజర్‌న్యూస్: రాయలసీమ ప్రాంత అభివృద్దే లక్ష్యంగా ఏర్పడిన రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ, రాయలసీమ ప్రాంత సమస్యల కోసం అలుపెరగని పోరాటం చేస్తుందని, రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం తన కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, అన్నిరంగాల్లో వెనుక బడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం, సీమలోని ప్రాజెక్టుల కోసం, పరిశ్రమల, ఉపాధి కల్పన కోసం, రాయదుర్గంలోని బైరవాణి తిప్ప ప్రాజెక్టు కోసం వందల మందితో పాదయాత్రలు, భారీ బహిరంగ సభలను ఏర్పాటు చేశామని, గుంతకల్లు రైల్వే జోన్ కోసం రైల్వే స్టేషన్నే ముట్టడించామని, అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ కోసం నిరాహార దీక్షలు, పేదలకు ఇళ్ల స్థలాలు, భూములు పంచాలని కలెక్టరేట్ ను నిర్బంధించామని, నూతన సంస్థల ఏర్పాటు కోసం, స్థానిక ప్రజల సమస్యలపై విరోచితమైన పోరాటం చేసిందని, అనేక ఫలితాలను సాధించిందని, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించిందని, అక్రమాలను వెలికి తీయడంలో ఏ మాత్రం వెనకడుగు వేయలేదని,ఆయన వివరించారు. కార్యక్రమంలో ఆర్‌సిపి నగర కార్యదర్శి మక్బూల్ బాషా, కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వేదిక మార్పు

## జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

కడప, మేజర్‌న్యూస్: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం నుండి కలెక్టరేట్ ఆవరణలో ఉన్న సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఇప్పటిదాకా కలెక్టరేట్ లోని ఫిర్యాదుల స్వీకరణ పిజిఆర్‌ఎస్ హాలులో నిర్వహించగా.. ఈ సోమవారం నుండి అర్జీదారుల సౌకర్యార్థం సభాభవన్ లో పిజిఆర్‌ఎస్ అర్జీలను స్వీకరిస్తామన్నారు. ఈ వేదిక మార్పును జిల్లా అధికారులు, అర్జీదారులు గమనించాలన్నారు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ఉదయం 9.30 నుండి 10.00 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవలసినదిగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# గబ్బు గబ్బు...!

(మొదటి పేజీ తరువాయి)

దుర్గంధకరమైన వాసన రావడంతో ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాకుండా మాంసం దుకాణాల సమీపంలో ఉన్న వ్యాపారస్తులు తీవ్ర ఆందోళనలకు చిన్నపాటి వర్షం వస్తే ఆ ప్రదేశం అంతా మురికి కాలువలోని నీరంతా ప్రధాన రహదారులపై వచ్చి వాహనాలు వెళ్లినప్పుడు వ్యాపార సముదాయాలపై కాకుండా పాదాచారులపై పడుతుంటడముతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు పట్టణంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆ మాంసపు దుకాణాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఏమాత్రం పట్టించుకోవడంలేదని పలువురు ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు మాంసం విక్రయాలు నిర్వహిస్తున్న దుకాణాలను తనిఖీ చేసి ప్రజలు అనారోగ్యపాలు కాకుండా పరిశుభ్రతల నడుమ మాంసం విక్రయాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

## ఘన స్వాగతం పలికిన విద్యార్థులు..



వల్లూరు,మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని వల్లూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్, ఏపీ మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలలో ఘనంగా నిర్వహించిన మెగా టీచర్స్, విద్యార్థుల పేరెంట్స్ సమావేశ కార్యక్రమం, సమావేశంకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఘనంగా స్వాగతం పలికిన విద్యార్థిని విద్యార్థులు, అనంతరం ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మమేకమై చదువు పట్ల ఎలా శ్రద్ధ చూపాలి ఎలా ఉండాలి అనేదానిపై చర్చించుకున్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి రఘురాం, మండల విద్యాశాఖ అధికారి 2 విజయ రెడ్డి, ముఖ్యఅతిథిగా మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బసిరెడ్డి రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు, విద్యార్థులకు పాఠశాలలో ఉపాధ్యాయులు చదువు చెప్పడం అలాగే ఇంటికి వచ్చిన పిల్లల ఏం చదివారు ఏం చెప్పారు అని అడగడం కూడా మంచిదన్నారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కే శ్రీనివాసులు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు, స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్‌లు బసిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మోహన్ రెడ్డి, 113 బూతు ఇంచార్జ్ మామిళ్ల చెన్నా రెడ్డి, మహిళ పోలీస్ అనురాధ, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# తల్లికి వందనం నిల్ తండ్రికి ఇంధనం ఫుల్

**రాష్ట్రాభివృద్ధికాంగ్రెస్ తోనే సాధ్యం**
**టిడిపి కూటమి వైకాపాపార్టీలు దొందూ దొందే**



పులివెందుల, మేజర్‌న్యూస్ : తల్లికి వందనం నిల్, తండ్రికి ఇంధ నం ఫుల్, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమనిటిడిపి కూటమి,వైకాపా పార్టీలు దొందూ దొందే అని, ఒకటి అరచేతిలో వైకుంఠం చూపిస్తే,మరొకటి కైలాసం చూపిస్తున్నాయనీ పులివెందుల నియోజ కవర్గ ఇన్చార్జ్ ధ్రువకుమార్ రెడ్డి అన్నారు. ఆదివా రం పులివెందుల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం పెట్టిన సూపర్ 6 పథకాలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయన్నారు.నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను టిడిపి కూటమి నమ్మించి మోసగించిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ఊసేలేద న్నారు. అన్నదాత సుఖీభవ పథకం అన్న దాత దుఃఖీభవ పథకం గా తయార యింది అన్నారు.ఉచిత ఇసుక విధానం ఉత్తుత్తి విధానం అయింది అన్నారు.మండలానికి 4 మద్యం షాపులు,40 బెల్టు షాపులు అన్నవిధంగా మద్యం పాలసీ తయారయింది అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ఇంకా నడుస్తూనే ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా పాలన సాగించాలని వారు కోరారు.

# వివాహ బంధం నిండు నూరేళ్ల బంధం



పులివెందుల,మేజర్‌న్యూస్: వివాహం అన్న విషయంలో ఘనమైనది నిండు నూరేళ్ల బంధం అని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన సిద్ధంరెడ్డి హరినాథ్ రెడ్డి కుమార్తె చంద్ర గంగ భవాని వరుడు భార్గవ్ రెడ్డిల వివాహ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పులివెందుల వైకాపా నాయకులు పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల వైకాపా పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ఇతర వైకాపా నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వారి జీవితం సాగాలని దంపతులకు ఆశీర్వచనాలు అందించా రు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నలపరెడ్డిపల్లి బలరామిరెడ్డి, వేముల సాంబశివారెడ్డి మరియు ఇతర వైకాపా నాయకులు హరినాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి మల్లారెడ్డి పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన తులసిరెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: వేంపల్లి సీనియర్ రాజకీయ నాయకుడు వేమిరెడ్డి కృష్ణారెడ్డి తండ్రి వేమిరెడ్డి మల్లారెడ్డి మరణించారు. మల్లారెడ్డి భౌతిక కాయానికి తులసిరెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు .ఆయన పవిత్ర ఆత్మకు శాంతి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు అలాగే టిడిపి నాయకుడు మాజీ ఎంపీటీసీ జివి రమణ కూడా ఆయన పార్టీవదేహానికి నివాళులర్పించి వారి కు టుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో వృషభచలేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ రమణ, కావలి బాను కిరణ్, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రమణ ,పురుషోత్తం రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

# నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ



చక్రాయపేట, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరుకు చెందిన మానస జన్మదిన సందర్భంగా ప్రొద్దుటూరు ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో దాతలు లక్కిరెడ్డి, బసిరెడ్డిల సాయంతో గండి క్షేత్రంలో ఉన్నటువంటి యాచ కులకు, నిస్సహాయకులకు, సాధువులకు, వృద్ధులకు, పేదవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపంలో నిరాశ్రయులకు ప్రానధాత సేవా సమితి ఆధ్వర్యంలో సాయం చేస్తుంటామని సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసరి స్వామి, ఫరూక్, నారాయణ రెడ్డి, లాయర్ సుమంత్, సునీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు జూదరులు అరెస్ట్

**కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి**

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల ఎస్సై.కొండారెడ్డి కి రాబడిన సమచారం మేరకు పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల హరిజన వాడ, వేప చెట్టు క్రింద నలుగురు వ్యక్తులు జూదం ఆడుచుండగా వారిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ. 2250 స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

# మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలి : సిపిఐ



కలసపాడు, మేజర్‌న్యూస్ : మండలంలో సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ మాట్లాడుతూ వేముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన షర్మిల అనే యువతిపై కులాయప్ప అనే ఉన్మాది కత్తితో హత్య ఎత్తం చేయడం దారుణమైన చర్య అని కలసపాడు సిపిఐ మండల కార్యదర్శి గుడిమె సునీల్ పేర్కొ న్నారు. రాష్ట్రంలో మహిళలపై వరుసగా తాడులు జరుగుతున్న కూటమి ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోకపోవడం పద్ధతి కాదన్నారు.. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతోనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయి అన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకున్న ప్పుడే ఇలాంటి అఘాయిత్యాలు జరగవని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కల్పిస్తామని పరోసాలిస్తున్నారు తప్ప అవి అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. సిపిఐ మండల కార్యదర్శి గుడిమె సునీల్ కుమార్ అన్నారు.

# కలమల్ల పిఎస్ పరిధిలో 144 సెక్షన్



యర్రగుంట్ల(క్రైం), మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మండల పరిధిలోని కలమల్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల శాంతిభద్రత దృష్ట్యా డిసెంబర్ 12వ తేది వరకు 163బి యన్ యస్ యస్ (144 సి ఆర్ పి సి ) సెక్షన్ విధిస్తున్నట్లు ఎర్రగుంట్ల మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ శోభన్ బాబు విధించి, 4 లేదా అంతకంటే ఎక్కువ మంది గుమి కూడదని, ఆయుధాలు ప్రమాద కరమైన వస్తువులు తీసుకెళ్లడం, అనుమతి లేకుండా ప్రదర్శనలు లేదా నిరసనలు నిర్వహించడం, అల్లర్లు లేదా అశాంతికి దారి తీసే చర్యలు చేయకూడదని, అట్టి నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ప్రకటించినట్లు కలమల్ల ఎస్ఐ తిమోతి తెలిపారు.

# మచ్చా నారాయణమ్మ నేత్రదానం



వేముల, మేజర్‌న్యూస్ : వేముల మండలం రాచకుంట పల్లి గ్రామానికి చెందిన మచ్చా నారాయణమ్మ (80 సంవత్సరాలు) ఆదివారం మరణించడం తో ఆమె కుమారులు మురళి మోహన్, వెంకటక్రిష్ణ కుమార్తె లు సరళ, భారతి, కోడళ్ళు సుభద్ర, ప్రభావతి, అల్లుళ్ళు వెంకటసుబ్బయ్య లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్దివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్టు రాజు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చూపు కోల్పోయి అంధత్వం ఈ ప్రపంచాన్ని చూడలేక అవస్థలుపడుతున్న అంధుల కు చూపు ఇచ్చే పుణ్యకార్యం ఈ నేత్రదానం అని, కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన,మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చి అందరహిత సమాజ నిర్మాణం లో ప్రతి ఒక్కరు భాగస్వా ములు అవ్వడానికి ఈ నేత్రదానం కార్యక్రమం ప్రతి కుటుంబం ఒక సంప్రదా యం గా అలవర్చుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్బంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు,బంధువులు, సన్నిహితులు, సేవా సమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# భవన నిర్మాణం కొరకు సన్నాహాలు ప్రారంభం

**స్వచ్ఛందంగా దాతలు ముందుకు రావాలి**
**స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు**



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణం లోని నూతన బస్టాండ్ సమీపం హౌసింగ్ కాలనీ కి వెళ్లే దారిలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి కి పెరుమాళ్ళ రాజశేఖర్ గుప్తా దానంగా ఇచ్చిన స్థలంలో నిర్మించ తలపెట్టిన నూతన భవన నిర్మాణం కొరకు ఆదివారం సన్నాహాలు మొదలు పెట్టారు. తొందరలో నిర్వహించే శంకుస్థాపన కార్యక్రమం కోసం స్థలంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం శ్రమదానం కార్యక్ర మం నిర్వహించి పరిసరాలు శుభ్రం చేశారు. ఈ సందర్బంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ భవన నిర్మాణం కొరకు స్వచ్ఛందంగా దాతలు ముందుకు రావాలని, విరాళాలు అందించే వారికి పన్ను రాయితీ వెసులుబాటు ఉంది అని, ఈ బృహత్కార్యం లో ప్రతి ఒక్కరు భాగస్వా ములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కృష్ణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శ్రీ రాజా కళా నిలయం మాస్టర్ రాజా,బండారు రాజు, మురళీ, నాగేంద్ర, బాబు, శ్రీకాంత్, రవి, శివ, మహ మ్మద్ రఫీ, సురేష్,నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రామాపురంలో ప్రజాదర్బార్ కార్యక్రమానికి హాజరుకానున్న మంత్రి



రాయచోటి, మేజర్ న్యూస్ రామాపురం మండలం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉదయం 9:30 గంటలకు నిర్వహించే ప్రజాదా బార్ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరు కావడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు పలు సమస్య లపై అర్జీలు సమర్పించి సమస్యలు పరిష్కరించు కోవచ్చునని మంత్రి వర్యులు తెలిపారు. రాయచోటి నియో జకవర్గంలోని ప్రజల సమస్యలు పరిష్కా రార్థం ప్రతి మండలంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని మంత్రి తెలిపారు.

## ముక్కవారిపల్లి జడ్పీ పాఠశాలలో తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం



ఓబులవారిపల్లి సూర్యప్రతినిధి: ముక్కవారిపల్లె జిల్లా ఉన్నత పాఠశా లలో ప్రధానోపాధ్యాయురాలు బుజ్జమ్మ అధ్యక్షతన తల్లిదం డ్రులు విద్యార్థులతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహిం చడం జరిగింది విద్యార్థుల విద్యార్థినిల తల్లి దం డ్రుల ఆధ్వర్యంలో విద్యార్థుల విద్య నైపుణ్యాన్ని తెలియజేస్తూ తల్లిదండ్రులను మమేకం చేసి విద్యార్థుల విద్యాభి వృద్ధికి తల్లిదండ్రులు కూడా పాత్ర పోషించి ఇంటి వద్ద ఇచ్చిన హోం వర్క్ ని పూర్తి చేయించి విద్యార్థుల అభివృద్ధికి దోహదపడాలని తల్లిదండ్రులకు సూచిం చారు ప్రతి విద్యార్థి కూడా పాఠ్యాంశంలోని పాటల పైన దృష్టి పెట్టి శ్రద్ధ కలిగి చదివి మండల స్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాల ను సాధించాలన్నారు పూర్వపు విద్యార్థులు ఎందరో జిల్లాస్థాయి మండల స్థాయిలో మంచి ఫలితాలను సాధించి పాఠశాలకి మంచి పేరు తీసుకువచ్చా రని ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పోటీలలో రాణించిన ఫార్మసీ విద్యార్థులు



రాజంపేట మేజర్ న్యూస్ ఇటీవల నరసరావుపేట ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో రాజంపేట అన్నమా చార్య ఫార్మసీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాణించారని కళాశాల వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ విద్యార్థులు జి.వంశీ, ఎస్.యువరాజ్, సంజీవ, జి.వెంకట పవన్, ఎస్కె హుస్సేన్, అక్బర్ వల్లి, ఎం.మహేష్ బాబు, డి.గణేష్, టి.వినోద్ కుమార్, సాయి మేఘనాథ్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారని అన్నారు. పరుగు పందెంలో డి.గణేష్ ప్రథమ బహుమతి, లాంగ్ జంప్‌లో తృతీయ బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ డి.స్వర్ణలత తెలిపారు. కళాశాల క్రీడా ఇన్చార్జి మధు, అశోక్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

### మత విద్వేషాలు తగదు

రాయచోటి రూరల్ మేజర్ న్యూస్: రాయచోటిలో బుధవారం రాత్రి నుండి హిందూ, ముస్లిం సోదరుల మధ్య మనస్పర్థలు ఏర్పడడం చాలా దురదృష్ట కరమని అన్నమయ్య డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీఖాన్ అన్నారు. మతోన్మాదులు ఆదేశాలతోనే అన్ని రాష్ట్రాలలో తమ స్వార్థ ప్రయోజ నాలు, అధికారం కోసం మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల హక్కులను కాలరాస్తుందని అటువంటి కుటిల ప్రయత్నాలను అడ్డుకోవడానికి అన్ని వర్గాల ప్రజలు ఒకటై మతోన్మాదుల కు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు. రాయచోటి నియోజకవర్గం కులాలకు, మతాలకు, సాంప్రదాయాలకు, అతీతంగా హిందు, ముస్లిం సోదరులు భాయి భాయి గా కలిసి మెలిసి జీవనం కొనసాగిస్తున్నారని ప్రశాంతమైన పచ్చని ప్రాంతంలో రెండు మతాల మధ్య చిచ్చు పెట్టడం తగదని ఆడిటర్ మనస్సూర్ అన్నారు.

## మండల వాసికి రాష్ట్ర ట్రిపుల్ ఐటీలో ప్లేస్‌మెంట్



కలకడ మేజర్ న్యూస్ : కుమారుడు ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే తండ్రికి నిజమైన ఆనందం కలుగుతుంది అనడానికి నిదర్శనం మండలంలోని కదిరాయ చెరువుకు చెందిన గౌరవం చలమయ్య కుమారుడు గౌరవం సౌమ్యనాథ్. మండలంలోని కదిరాయచెరువు గ్రామానికి చెందిన గౌరవం సౌమ్యనాథ్ రాష్ట్రంలోని ప్రతిష్ఠాత్మక నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీల ఇంట్రెపెనర్షిప్, ఇంటర్న్‌షిప్, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఈ విషయాన్ని రిజిస్ట్రార్ ఆచార్య ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ వెల్లడించారు. ఈ పదవికి ఎంపిక అవ్వడం కోసం చాలా రకాల టెస్టులు, ఇంటర్వ్యూలు ఒంగోలులో నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఈ పోటీ పరీక్షల్లో అనేకమంది విద్యార్థులు పాల్గొ న్నారు. అయితే, వారి సత్తా, ప్రతిభ ద్వారా గౌరవం సౌమ్యనాథ్ ఈ బాధ్యతను దక్కించుకున్నారు. ఈ పదవిలో సౌమ్యనాథ్ కీలక బాధ్యతలు నిర్వర్తించ నున్నారు. క్యాంపస్‌లోని విద్యార్థులకు మంచి అవకాశాలు తీసుకురావడంలో, ముఖ్యంగా మల్టీనేషనల్ కంపెనీలను ఆకర్షించడం ద్వారా, ప్లేస్‌మెంట్స్, ఇంటర్న్‌షిప్స్‌లో వీరు కీలక పాత్ర పోషిస్తారు. ఈ బాధ్యతలు నెరవేర్చడానికి వారికి స్టైపెండ్‌తో పాటు ప్రత్యేక అలవెన్సులు కూడా లభిస్తాయి. సౌమ్యనాథ్ ఈ నియామకం ద్వారా తన ప్రతిభను చాటుకున్నారు. వారి సఫలతను గుర్తించిన తల్లిదండ్రులు, మిత్రులు ఈ ఘనతపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్థులు కూడా సౌమ్యనాథ్‌ను అభినందించారు.

## చలికాలంలో ఇలా చేస్తే దగ్గు, జలుబు పరార్..



మారుతున్న వాతావరణం కారణంగా ప్రజలు అనేక రకాల అనారోగ్య సమస్యలు ఎదుర్కొం టారు. ముఖ్యంగా చలికా లం లో జలుబు, దగ్గు సమస్య అధి కంగా ఉంటుంది. ఉదయం, రాత్రి చలి వాతావరణం.. మధ్యాహ్నం సమయంలో పొడి వాతావరణం కారణంగా.. కాలుష్యం పెరిగిపోతుంది. ఈ విచిత్ర వాతావరణ పరిస్థితుల కారణంగా.. ప్రజల్లో రోగనిరో ధక శక్తి తగ్గిపోతుంది. ఫలితంగా దగ్గు, జలుబు, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. చలికాలంలో ప్రధానంగా వచ్చే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం పొందడానికి పురాతన కాలం నుంచి వంటింటి చిట్కాలు అందుబాటులో ఉన్నాయి. మరి ఆ వంటింటి చిట్కాలేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

దగ్గు, జలుబు నుంచి ఉపశమనం పొందాలంటే..

అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి జలుబు, దగ్గు లక్షణాలను తగ్గిస్తాయి. ఒక చెంచా తాజా అల్లం రసం తీసి అందులో తేనె కలపాలి. ఇది రోజుకు రెండు మూడు సార్లు తీసుకోవడం వల్ల గొంతు నొప్పి, శ్లేష్మం నుంచి ఉపశమనం లభిస్తుంది.

ఆయుర్వేదంలో తులసి, లవంగాల వాడకానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. తులసి ఆకులు, లవంగాలను నీటిలో మరిగించి టీ తయారు చేసుకుని తాగాలి. జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా.. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

**ఆవిరి:** ముక్కు దిబ్బడ, శ్లేష్మం సమస్యతో ఇబ్బందిపడేవారు.. ఆవిరి పట్టడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. ఇది అత్యంత ప్రభావవం తంగా పని చేస్తుంది. వేడి నీటిలో యూకలిప్టస్ నూనె వేసి.. ఆవిరి పట్టాలి. ఇది ముక్కు దిబ్బడ, జలుబు లక్షణాలను త్వరగా తగ్గిస్తుంది.

**నీటితో పుక్కిలించాలి:** గోరువెచ్చని నీటిలో కాసింత ఉప్పు వేసి కలిపి.. ఆ నీటితో పుక్కిలించాలి. తద్వారా గొంతు నొప్పి, ఇన్‌ఫెక్షన్ నుంచి బయటపడటానికి ఉపయోగకరంగా ఉంటుంది. వాపును కూడా తగ్గిస్తుంది.

# ఏడాదికి ఒకసారి దొరికే ఈ పండు క్యాన్సర్‌ని కూడా తగ్గిస్తుంది



క్యాన్సర్‌ని కూడా తగ్గించే శక్తివంతమైన పండు.. సపోటా పండు. ఏడాదికి ఒకసారి దొరికే ఈ 'సంజీవని' పొట్ట, నడుములోని మొండి కొవ్వును కూడా కరిగిస్తుంది. సపోటా పండు యొక్క ప్రయోజనాలు ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం..

సపోటా పండు ప్రయోజనాలు: సపోటా పండ్లు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఈ పండు స్పెయిన్ దేశానికి చెందినది. ఈ చెట్లు అమెరికాలో పుష్కలంగా కనిపిస్తాయి. స్పెయిన్ నుండి నావికులు ఈ పండు యొక్క విత్తనాలను భారతదేశానికి తీసుకువచ్చి ఇక్కడ పెంచడం ప్రారంభించారు. ఈ పండులో చాలా ప్రయోజనాలు ఉన్నాయి.

**కంటికి మేలు...** ఈ పండ్లలోని విటమిన్ ఎ, సి మన కంటికి మేలు చేస్తాయి. దృష్టిని రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలోని విష వ్యర్థాలను తొలగించి గుండెను రక్షించడంలో ఇది మేలు చేస్తుంది.

**శక్తిని ఇస్తుంది...** సపోటాలలో సుక్రోజ్ ఎక్కువగా ఉంటుంది. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. పని చేసి అలసిపోయిన వారు ఈ పండ్లను తింటే ఫుల్ ఎనర్జీ వస్తుంది.

**క్యాన్సర్ నివారిస్తుంది...**

సపోటా పండు మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఇది కడుపు సంబంధిత సమస్యలకు తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. మరోవైపు సపోటాలో ఫైబర్, విటమిన్ బితో పాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ వంటి వ్యాధులను నివారిస్తాయి.

ఎముకలకు బలోపేతం...

సపోటాలలో కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ ఉన్నాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి. రోజూ సపోటా తింటే వృద్ధాప్యంలో ఎక్కువ మందులు వాడాల్సిన అవసరం ఉండదు. సపోటాలలోని ఫోలేట్, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, కాపర్, ఫాస్ఫరస్, సెలీనియం ఎముకలను దృఢపరుస్తుంది.

**బరువు తగ్గిస్తుంది...**

గర్భిణీ స్త్రీలు ఉదయాన్నే సపోటా తింటే చాలా మంచిది. ఇది కడుపులోని బిడ్డకు కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు సపోటా తినడం చాలా మంచిది. ఇది స్థూలకాయాన్ని కరిగించడంలో ఖచ్చితంగా సహాయపడుతుంది.

### జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదేశాల మేరకు

# బియ్యం అక్రమ నిల్వలు సీజ్

సంబేపల్లి, మేజర్ న్యూస్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదేశాల మేరకు బియ్యం అక్రమ నిల్వలు సీజ్ చేశారు. ఆదివారం మధ్యాహ్నం సంబేపల్లి మండలం లోని దేవళంపేట గ్రామంలోని ప్రైవేట్ షెడ్లో 194.5 క్వింటాళ్ల బియ్యం అక్రమ నిల్వలను.. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రఘురాం, కలకడ సంబేపల్లి మండలాల తాసిల్దార్లు, రాయచోటి, పీలేరు, వాయల్పాడు, మండలాల ఎన్ఫోర్స్మెంట్ తాసిల్దారులు, మరియు రి సర్వే తాసిల్దార్ ల బృందం సీజ్ చేశారు. అనంతరం సీజ్ చేసిన బియ్యాన్ని పంచనామా నిర్వహించి కలకడలోని పౌరసరఫరాల శాఖ గోడౌన్ కు తరలించడం జరిగింది. అక్రమ నిల్వలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ వారికి తెలిపినట్లుగా జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికారి రఘురాం తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ.... శనివారం ఒక దినపత్రికలో వచ్చిన కథనం ఆధారంగా సంబేపల్లి మండలంలోని అక్రమ నిల్వలపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించామని పేర్కొన్నారు. అక్రమ నిల్వలను సీజ్ చేసిన తాసిల్దారు బృందాన్ని ఈ సందర్భంగా జిల్లా జెసి అభినందించారు. అక్రమంగా నిల్వలపై కఠిన చర్యలు తీసుకున్న జిల్లా సంయుక్త కలెక్టర్ ను మరియు సీజ్ చేసిన సిబ్బందిని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఈ సందర్భంగా అభినందించారు.

# బత్యాలని మర్యాదపూర్వకంగా కలిసిన కె.కె చౌదరి



రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ ఆదివారం రైల్వేకోడూరు శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ నందు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ని మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సత్కరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి చైర్మన్ కె.కె చౌదరి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో చిన్న, పెద్ద తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలి : ఏఐటీయూసీ






రాజంపేట మేజర్ న్యూస్ డిసెంబర్ 20వ తేదీన రాయచోటిలో జరగనున్న ఏఐటీయూసీ జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేద్దామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు తుమ్మల రామకృష్ణ,యం.సాంబశివ తెలిపారు ఆదివారం రాజంపేట ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ రాజంపేట పట్టణ కమిటీ సమావేశం సురేష్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు మాసాలు దాటుతున్న ఇంతవరకు ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు జరపడంలో వైఫల్యం చెందారన్నారు. అంగన్వాడీల సమ్మె కాలపు హామీలు,అశా వర్కర్స్,ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని,ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి,జీవో నెంబర్ 21 31 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.బజారు హమాలీలకు, రవాణా రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈయస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. అన్నమయ్య జిల్లా ఏర్పడి రెండు సంవత్సరాలు దాటుతున్న ఇంతవరకు జిల్లాలో చిన్న, పెద్ద పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో జిల్లాలోలో ప్రజా ప్రతినిధులు వైఫల్యం చెందారని ఆరోపించారు.డిసెంబర్ 20వ తేదీన రాయచోటిలో జరిగే జిల్లా జనరల్ బాడీ సమావేశానికి ఏఐటీయూసీ అనుబంధం సంఘాల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేద్దామని తెలిపారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కార్మిక, ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించారని తెలిపారు.ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక సమస్యలపై ఎర్రజెండాలు పోరాడుతున్నాయని తెలిపారు. జిల్లాలో తెగిన అన్నమయ్య ప్రాజెక్టు,ఫించా ప్రాజెక్టు పునః నిర్మాణం కోసం తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గంగాధర్, ఏఐటీయూసీ రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్, సీరియస్ నాయకులు వెంకటయ్య, నాగేశ్వరరావు,ధస్తగిరి, సురేష్, నాగేంద్ర, సాయి జమాల్.సూరి,రవి,రెడ్డమ్మ, వెంకటసుబ్బమ్మ, జయలక్ష్మి, పాల్గొన్నారు.

# ఎంపీపీ స్కూల్లో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం



వల్లూరు, మేజర్న్యూస్ : మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట మెయిన్ ఎంపీపీ స్కూల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఘనంగా స్వాగతం పలికిన విద్యార్థులు, పాఠశాల ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు, ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మధుమతి, ఉపాధ్యాయురాలు లత లు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులతో మమేకమై విద్యార్థుల గురించి అడిగి ఒకరికి ఒకరు తెలుసుకున్నారు, అనంతరం స్కూల్ చైర్ పర్సన్ కవిత, వైస్ చైర్మన్ సగిలి వెంకట శివారెడ్డిని సన్మానించిన విద్యార్థులు, ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు , తల్లిదండ్రులు పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల రూరల్, మేజర్న్యూస్ :వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మాస్టర్ రాజా, శ్రీ రాజా కళా నిలయం, పులివెందుల వారి చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మూషికవాహన్ మోదకహస్త అంటూ సాగే ఈ పాటతో మొదలై ఓ పిల్లగా యంకటేషు, లడ్డు గానీ పెళ్లి, చెప్పవే చిరుగాలి...చల్లగా ఎదగిల్లి,చుట్టమల్లే చుట్టేస్తాంది.. తుంటరి చూపు...తదితర పాటలకు కళాకారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ రాజా, పరిపాలన అధికారి, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యత కలిగిన కవి ఆచార్య ఈశ్వర రెడ్డి

## పురస్కార ప్రదానోత్సవంలో వక్తలు



కడప వైవీయూ, మేజర్న్యూస్: సామాజిక బాధ్యతతో రచనలు చేస్తున్న ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డికి తుమ్మల సాహిత్య పురస్కారం అందించడం చాలా సంతోషంగా ఉందని అరసం జాతీయ అధ్యక్షు లు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. గుంటూరులో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డికి తుమ్మల వెంకటరా మయ్య పురస్కారం -2024 ను అందజేశారు. సభకు అధ్యక్షత వహించిన పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అభ్యుదయ రచయితల సంఘం ఏర్పాటులో తుమ్మల వెంకట్రామయ్య నిర్మాణా త్మక పాత్ర పోషించారని, పీడితుల పక్షాన నిలబడి పీడకులను ప్రశ్నించారని అలాంటి రచయిత పేరుమీద ఏర్పాటుచేసిన ప్రతిష్టా త్మక సాహితీ పురస్కారాన్ని ప్రజాపక్షం వహించి రచనలు చేస్తున్న ఆచార్య ఎన్ ఈశ్వర రెడ్డికి ఇవ్వడం సంచితంగా ఉందని పేర్కొన్నారు. రాయలసీమ కరువు, వలసలపై ఈయన రాసిన గేయం చాలామందిని ఆలోచనలో పడే సిందని వివరించారు. చదువంటే మనిషి విలువను పెంచేదని, ఆత్మహ త్యలు సమస్యలకు పరిష్కారాలు కావని, బతుకును మార్చగలిగేవి అక్షరాలేనని, స్వార్థపూరితంగా వ్యవహరించే మనిషి కూడా చివరికి మట్టిపాలు కాక తప్పదని ఈశ్వర రెడ్డి గేయాలు ప్రాపంచిక తాత్విక తను చెబుతు న్నాయన్నారు. అభ్యుదయ గేయ సాహిత్యం పై స్మారకోప న్యాసం చేసిన ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గురజాడ ప్రారంభించిన మాత్రాఛందస్సులను ఆ తదనంతర కాలంలో చాలామం ది కవులు అందిపుచ్చుకున్నారని అన్నారు. అనేక ఉద్యమాలకు గేయాలు వెన్నుముకలా నిలబడ్డాయని ఉదాహరించారు. గరిమెళ్ళ సత్యనారాయ ణ, కృష్ణశాస్త్రి, శ్రీ శ్రీ, దాశరథి, ఆరుద్ర, ఆవంత్స సోమ సుందర్, సినారె, గద్దర్ అందెశ్రీ, గోరటి వెంకన్న, నాగ భైరవ కోటేశ్వరరావు తదితరుల గేయ సాహిత్యాన్ని ప్రస్తుతించారు.కార్యక్రమానికి ప్రముఖ నాటక రచయిత అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్ర సాద్, విశాలాంధ్ర జనరల్ మేనేజర్ మనోహర్ , అభ్యుదయ రచయి తలు కె శరత్, బూర్ల రవి, కోసూరి తదితరులు హాజరయ్యారు

18
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గత 18 సంవత్సరాలుగా దిగ్విజయంగా
నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : కడప, వ్యవసాయం, ప్రొద్దుటూరు రూరల్, అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, జమ్మలమడుగు, అర్బన్, దువ్వూరు, వి.ఎన్.పల్లి, కొండాపురం, మైలవరం, పెద్దముడియం.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468